విజయవాడ వార్త
బుధవారం 11 ఏప్రిల్ 2012 పేజీలు 16

## రైల్వేలో వాడకానికి ఎఫ్‌ట్రానిక్స్ తయారుచేసిన

# బ్లాక్ ఇన్‌స్ట్రుమెంట్‌కు అనుమతి

సూర్యారావుపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

భారతీయ రైల్వేలో ఉవయోగించడానికి గాను ఎఫ్‌ట్రానిక్స్ సంస్థ తయారుచేసిన బ్లాక్ ఇన్‌స్ట్రుమెంట్‌కు రైల్వే శాఖ అనుమతించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డి.రామకృష్ణ వెల్లడించారు. మంగళవారం బృందావన్ కాలనీలోని ఎఫ్‌ట్రానిక్స్ సంస్థలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రూల్వేలో వాడే ఎలక్ట్రోటమెకానికల్ బ్లాక్ ఇన్‌స్ట్రుమెంట్‌ని కా.. తయారుచేసిన సాలిట్ స్టేట్ బ్లాక్ ఇన్‌స్ట్రుమెంట్‌తో మార్చి వేయడానికి ఫం.. సిద్ధమైందన్నారు. దీని వలన రెండు స్టేషన్ల మధ్య రైళ్ళని క్షేమంగా పడ.. ాయనానరు. ఇద్దరు స్టేషన్ మాస్టర్లు ఎటువంటి అవగాహనాలోపం లేక.ండా వనిచేస్తేనే రైళ్ళు క్షేమంగా నడుస్తాయని, స్టేషన్‌మాస్టర్ల అపగాహనాలోపం వలన కూడ రైల్వే ప్రమాదాలు జరుగకుండా ఈ పరికరం ద్వారా అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు.

రైలు పూర్తిగా స్టేషన్‌లోకి రాకముందే రెండవ రైలును అనుమతిస్తే ప్రమాదం జరుగుతుందని, ఈ పరికరం అటువంటి ప్రమాదాలు జరుగకుండా కాపాడుతుందని ఆయన వివరించారు. అత్యంత నిపుణత కల్గిన ఇంజనీర్లు దీర్ఘకాలం వనిచేసి 2003 సంవత్సరంలో నగరంలో ఈ పనిని చేపట్టారని తెలిపారు. ఈ పరికరాన్ని 2006 సంవత్సరం నుండి భీమడోలు, పూళ్ళ, కొవ్వూరు,గోదావరి స్టేషన్లలో పనిచేయించామని, అనంతరం రైల్వే పరిశోధనా సంసథ ఆర్‌సిఓ-లక్నో వారు పరీక్షకు అనుమతించారన్నారు. ఫీల్డ్ ట్రయల్ నిమిత్తం భీమడోలు,పూళ్ళ,విజయవాడ-గుణదల మధ్య 90 రోజుల పాటు ఈ ట్రయల్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షా సమయంలో రైళ్ళు నడపడానికి ఉపయోగించిన ఈ కొత్తపరికరం ద్వారా ఎటువంటి సమస్యా లేకుండా పనిచేస్తోందని గమనించిన రైల్వే వారు దీనిని రైల్వే శాఖలో ఉపయోగించడానికి అనుమతించారన్నారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ మేనేజర్ ఎస్ఆర్‌టి రామస్వామి,డైరెక్టర్ బి.సాంబిరెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.




ఎఫ్‌ట్రానిక్స్ రూపొందించిన సాలిడ్ స్టేట్ బ్లాక్ ఇన్‌స్ట్రుమెంట్ గురించి వివరిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ డి.రామకృష్ణ తదితరులు